# మాదిరి ప్రశ్నపత్రం - 2

## పదవ తరగతి - తెలుగు

**సమయం: 3 గం॥ 15 ని॥లు**

**సూచనలు:-** I) సమాధానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణముగా 15 ని॥లు చదివి అవగాహన చేసుకోండి.

II) పార్ట్ - ఏ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.

III) పార్ట్- బి లో ఇచ్చిన అన్ని పశ్నల జవాబులు ప్రశ్నపత్రములోనే రాసి పార్ట్-ఏ జవాబు పత్రముతో జత చేయవలెను.

**సమయం:- 2 గం॥ 45 ని॥లు** **పార్ట్-ఏ** **మార్కులు: 60**

### I అవగాహన - ప్రతిస్పందన

**అ) ఈ క్రింది పేరాను చదవండి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

లక్ష్మణుడు వెళ్ళడాన్ని గమనించాడు రావణుడు. అదే అదనుగా సన్యాసి వేషంలో సీత సమక్షానికి వచ్చాడు. మతిరూపంలో వచ్చిన రావణున్ని ఆసనం మీద కూర్చోబెట్టి సముచితంగా అతిథి మర్యాదలు చేసింది సీత. మధ్య మధ్యలో రామలక్ష్మణుల కోసం వాకిలి వైపుకు చూస్తున్న సీతకు నిరాశే మిగులుతున్నది. రావణుడు సీతను గురించిన వివరాలు అడిగాడు, తెలిపింది. సన్యాసి వివరాలను కోరింది. తాను రాక్షసరాజు లంకేశ్వరుడనని ప్రకటించాడు. తనను పతిగా స్వీకరించమని అడిగాడు. అలా చేస్తే అంతులేసి భోగభాగ్యాలతో విలసిల్లుతావని ఆశ చూపాడు. ఆ మాటలకు సీత మండిపడింది. నన్ను అపహరించి నీ చావును నీవే కొనితెచ్చుకోకు" అని హెచ్చరించింది.

**ప్రశ్నలు**

1) సన్యాసి రూపంలో వచ్చిందెవరు?

2) సీత ఎవరికి అతిథి మర్యాదలు చేసింది?

3) రాక్షస రాజు ఎవరితో మాట్లాడుతున్నాడు?

4) సీత రావణున్ని ఏమని హెచ్చరించింది?

5) ఎవరి కోసం ఎదురుచూస్తున్నది?

www.sakshieducation.com

**ఆ) క్రింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి? 5×1=5**

అడవిలో జంతువులకి ఒకనాడు నాటకం వేయాలనిపించింది. లంతే ఆలోచన రావడమే తడువుగా మేధావి అయిన ఏనుగును ఆశ్రయించాయి. నక్కబావ స్క్రిప్ట్ తయారుచేశాడు. కోయిల వ్యాఖ్యతగా వ్యవహరించింది. తుమ్మెదలు సంగీతాన్ని కూర్చాయి. కోతిబావ క్షణంలో పరిగెత్తుకెళ్ళి ఓ డ్రామా కర్టను పట్టుకొచ్చాడు. దర్శకత్వ బాధ్యతను చేపడుతున్న ఏనుగు కోతిబావ తెచ్చిన డ్రామా కర్టను తెరిచి చూసింది. అందులో చెట్ల బొమ్మలు కనిపించాయి. ఇంకా కొన్నాళ్ళు ఈ లోకం తీరు ఇలాగే ఉంటే మనం చెట్లను, చేమలను బమ్మల్లో చూసుకోవల్సిందే అనుకుంది మనస్సులో.

__ప్రశ్నలు__

6.

7.

8.

9.

10.

**ఇ) క్రింది పద్యాలలో ఏదైన ఒక పద్యానికి సమాధానం వ్రాయండి. 1×10=10**

కింది పద్యాన్ని పాదభంగం లేకుండ పూరించి భావం రాయండి.

11. నిరయంబైన -------------------------------వేయేటికన్!

భవదీయార్చన ----------------------------- సర్వేశ్వరా

**కింది పద్యానికి ప్రతి పదార్థం రాయండి.**

“నీ యొడిలోన పెంచితిమి నిండుగ కోటి తెలుంగు కుర్రలన్!
ప్రాయము వచ్చినంతనే కృపాణములిచ్చితి, యుద్ధమాడి వా
జ్రేయ భుజములమ్ము దరిసింప జగమ్ము నవాబుతో సవాల్
చేయమటంటి, వీ తెలుగు రేగడిలో జిగి మెండు మంతరో!



www.sakshieducation.com

II **వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైన 3 ప్రశ్నలకు 5 వాక్యాలలో సమాదానాలు రాయండి? 3×4=12**

12) "దానశీలము" పాఠ్యభాగ కవిని గురించి సొంత మాటలలో రాయండి?

13) నాడు నేడును తెలగా మోడలేదని కవి ఎందుకున్నాడు?

14) హలికునికి కావలసిన సౌఖర్యాలు ఏ విధంగా ఉండాలి?

15) ఆదిరాజు వీరభద్ర రావు రచయిత గురించి రాయండి?

16) ప్రాంతీయ భాషను ఏ విధంగా సవరించవచ్చునో తెల్పండి?

17) గజల్ ప్రక్రియ లక్షణాలను రాయండి?

**ఆ) క్రింది వాటిలో ఏవైన మూడు ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 3×7×21**

18) అంటరాని వర్గాలలో తెచ్చిన మార్పులను రాయండి?

19) "ఆడవాళ నట అసలైన భాష" రచయిత మాటలతో ఏకీభవిస్తారా? ఎందుకు రాయండి?

20) వ్యాసానికి, సంపాదకీయ వ్యాసానికి తేడాలు రాయండి?

21) నేటి సమాజానికి దానగుణం గల వ్యక్తి అవసరం గురించి రాయండి?

22) హనుమంతుడు లంకలో సృష్టించిన పరిస్థితులను రాయండి?

23) రామాయణం చదువడం వల్ల కలిగే ప్రయోజనలను రాయండి?

**ఇ) కింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. 1×7=7**

24) "స్వచ్ఛ భారత్" కార్యక్రమం మీద 5 నినాదాలు రాయండి?

25) "భాగ్యరెడ్డి వర్మ" గారి కృషిపై సంభాషణ రాయండి?

26) బలి చక్రవర్తి ఆత్మకథను రాయండి?



www.sakshieducation.com

## పార్ట్-బి

**సమయం:- 30 ని॥**

**సూచనలు:-** 1) విద్యార్థులు సమాధానాలను ప్రశ్నపత్రంలో కెటాయించిన స్థలంలో రాయాలి?

2) పూర్తి చేసి పార్ట్-బి ప్రశ్నపత్రం పార్ట్- ఏ జవాబు పత్రంలో జత చేయాలి.

### I పదజాలం

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి** **2×1=2**

1) నక్షత్రుడు:

2) సుగ్రీవాజ్ఞ:

**ఆ) కింది వాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, లను బ్రాకెట్‌లలో రాయండి.**

3) "విభావళి" అర్థం? ( )

ఎ) వెన్నలకాలం బి) కాంతుల వరుస సి) సుర్యకాంతి డి) కాంతిరేఖలు

4) సిరి ప్రతిరోజు ఉదయాన్నే నిద్రలేస్తుంది "సిరి" అర్థం ( )

ఎ) సంపద బి) పేరు సి) శ్రీ డి) లక్ష్మీదేవి

5) సీతాదేవి ఎద నిండా శ్రీరాముడే "ఎదకు" ప్రకృతి ( )

ఎ) మనస్సు బి) శరీరము సి) గుండే డి) హృదయం

6) నేను పయనం అయి బస్సులో ప్రయాణం చేస్తాను. (ప్రకృతి-వికృతి) ( )

ఎ) పయనం-ప్రయాణం బి) బస్సు-నేను సి) ప్రయాణం-పయనం బి) నేను-పయనం

7) "వర్షము" పడగానే నాలో కొత్త ఆలోచన వచ్చింది. (నానార్థాలు) ( )

ఎ) కొత్త, వర్షము బి) వాన, సంవత్సరం, దేశం సి) వర్షం, వాన డి) కోరిక, నాలో

8) పందెం, కూలి, వెల, ధనం పదాల నానార్థపదం ఏది? ( )

ఎ) పణం బి) పేరు సి) డబ్బు డి) సంపద

9) పూర్వకాలంలో రాజు వేదండము నెక్కించి ఊరేగించేవారు "వేదాండము పర్యాయపదం? ( )

ఎ) గుఱ్ఱము, రథము బి) పల్లకి, గుఱ్ఱము సి) ఏనుగు, కరి డి) కరి, కారు

10) భగిరథునిచే తీసుకోని రాబడినది వ్యుత్పత్తి పదం ( )

ఎ) గంగా బి) యమున సి) గోదావరి డి) భాగీరథి

II) **వ్యాకరణం**

**ఇ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, ను బ్రాకెట్లలో రాయండి. 10×1=10**

11) "పట్టపగలు" ఏ సంధి ( )
ఎ) ఆమ్రేడిత బి) టుగాగమసంధి సి) సవర్ణదీర్ఘ సంధి డి) అత్వ సంధి

12) "గుణము"లనగానేమి ( )
ఎ) ఆ, ఈ, ఏ బి) ఏ,ఓ,అర్ సి) ఐ,ఔ డి) య,ర,ల,వ

13) వదాన్యోత్తముడు విడదీయగా? ( )
ఎ) వదాన్యో+ఉత్తముడు బి) వదన్యా+ఉత్తముడు
సి) వదన+ఉత్తముడు సి) వదా+న్యోత్తముడు

14) పీతాంబరుడు ఏ సమాసం ( )
ఎ) ద్విగు బి) ద్వంద సి) రూపక డి) బహువ్రీహి

15) అవ్యయీభావ సమాసంకు ఉదహరణ కానిది ( )
ఎ) ప్రతిదినము బి) యధాశక్తి సి) అనువర్షం డి) చిగురుకేలు

16) శ్లేషాలంకార లక్షణం ( )
ఎ) ఉన్నదాని కంటే అధికంగా చెప్పడం
బి) హల్లుల జంట అర్థభేదంతో రావడం
సి) ఒకే పోలికతో చెప్పడం
డి) నానర్థాలను కలిగి ఉండేది

17) ఉపాధ్యాయుడు జ్ఞానజ్యోతులను ప్రకాశింపజేస్తాడు. ఏ అలంకారం ( )
ఎ) రూపక బి) ఉపమా సి) అతిశయోక్తి డి) శ్లేషాలంకరం

18) ఆ కంఠంబుగ నిప్పు మాధుకరభిక్షానంబు భక్షింపగా పద్యపాదంలోని గణాలు ( )
ఎ) సభరనమయవ బి) మసజసతతగ సి) నజభజజజర డి) భరనభభరవ

19) ఉత్పలమాల పద్య పాదంలో ఎన్ని అక్షరాలుంటాయి ( )
ఎ) 20 బి) 21 సి) 19 డి) 10

20) "కొత్తబాట" పాఠం డా॥ పాకాల యశోదరెడ్డి చే రాయబడింది. (కర్తరీ వాక్యం) ( )
ఎ) కొత్తబాట పాటం డా॥ పాకాల యశోదరెడ్డి రాశాడు
బి) డా॥ పాకాల యశోదరెడ్డి కొత్తబాట పాఠాన్ని రాసింది
సి) డా॥ పాకాల యశోదరెడ్డి రాస్తారు కొత్తబాట
డి) కొత్తబాటను రాశారు పాకాల యశోదరెడ్డి గారు

www.sakshieducation.com